2. తన మేని గురుతు రొ – ట్టెను జేసి పాపవిమో – చనమైన రక్తమునకు – నొనరంగ ద్రాక్షారస – మును గురుతుగాఁ దెలిపి – నెనరుగల కర్త యపుడు – చనె గెత్సెమను వన – స్థలిలోన శిష్యుల – నునిచి తానొక్కరుండు = మనసు వ్యాకులము చే–తను నిండియుండఁగా – ఘనుడు ప్రార్థించెఁదండ్రిన్ – గాఢముగాను ॥ ఆ యంధ॥

3. శ్రమచేతఁ దన శరీ – రము నుండి దిగజారెఁ – జెమట రక్తపు బొట్లుగా – [1]నమితమౌ లోకపా – పముఁ జూచి నిట్టూర్పులప్పటప్పటికిఁ బుచ్చి – క్రమముగా దూత తన – కడ [2]కరుగుదెంచి శాం – తముఁ బల్కి చనిన [3]పిదపం = తమ మనంబులఁ బోలు – [4]తమసమున యూద సై – న్యము [5]లేగుదెంచె నపుడు – గెత్సెమను వనికి ॥నా యంధ॥

4. పరశాంతి [6]శీల స – ర్వజ్ఞతలు గల ప్రభుం – డెరిఁగి తనకున్న పాట్లు – [7]పరిపంథి గణముతోఁ – బలికె మీరిచ్చోట – నరయుచున్నా రెవనిని – నరులు నజరేతు యే – సను వాని ననఁగఁ దా – నెఱిఁగించె నేనేయని = [8]గురుదీప శిఖల [9]సో – కు [10]పతంగముల భంగి – ధరణిపైఁ బడిరి వారల్ – [11]దర్పము లణఁగి ॥యా యంధ॥

5. తన శిష్యులను విడువుఁ – డని రిపులచేఁ దానె పట్టువడియెన్ – [13]కినిపి పేతురు యాజ – కుని దాసు [14]కర్ణంబు – [15]దునుమంగ క్రీస్తుఁడపుడు – కనికరంబున స్వస్థ – తను జేయు నావిభుని – కరములను విరిచి కట్టి = వెనుక ముందరఁ జుట్టు – కొని యెరూషలేము పుర – మునకుఁ దీసుకఁ బోయిరి – రాణువవార ॥లా యంధ॥

– పురుషోత్తమ చౌధరి

## 179 సిలువ యెదుట హృదయవేదన

రా – ధన్యాసి తా – ఆది

నా యన్న రాఁగదే – ఓ యేసు తండ్రి – నా యన్న రాఁగదే = నా ప్రాణ ధనమా – నా పట్టుకొమ్మా – నా ముద్దు మూట – నా ముక్తిబాట – నా యన్న రాఁగదే = నా యన్న సిలువలో నీ – వాయాసపడిన నాఁటి – నీ [16]యంఘ్రియుగమునిపుడు – నా యాసఁదీరఁజూతు ॥నా యన్న॥

---

[1]అపరిమితమైన [2]వచ్చి. [3]పిమ్మట. [4]చీకటిలో. [5]వచ్చెను. [6]మంచి స్వభావము. [7]శత్రువుల. [8]గొప్పదీప జ్వాలలు. [9]తగులు. [10]మిడతలవలె [11]గర్వములు. [12]శత్రువులచేత. [13]కోపించి. [14]చెవి. [15]కోయగా. [16]రెండు పాదములు.



1. ఒక తోఁట లోపట – నాఁడు నీవు పడిన – సకల శ్రమ లిచ్చోట = [1]నికటమై యున్నట్లుగా – నిట్టూర్పులతోఁ దలంతు – నకట నా రాతి గుండె – [2]శకలంబై పోవునట్లుగా ॥ నా యన్న॥

2. పరమాశ్చర్యము గాదా – యిలాటి ప్రేమ – ధరణిలో నున్నదా = చురుకౌ ముల్లుల పోట్లకు నీ – శిరము నా వంటి నీచపు – పురుగు కొరకం దిచ్చెదు నీ – కరుణన్ దర్శింతు నేఁడు ॥నా యన్న॥

3. ఇచ్చుక మిది గాదు – మిగులఁ దలపోయ – ముచ్చట దీరదు = అచ్చి వచ్చిన నా – యవతారుఁడ నీ ప్రక్క – గ్రుచ్చు గాయము లోపల నేఁ – జొచ్చి నీ ప్రేమఁ జూతు ॥నా యన్న॥

4. తల వంచి సిగ్గున – నేఁ జేయు నేర – ముల నెంతు నాలోనఁ = బలు మారు నీ గాయములఁ – గెలికి నిన్ శ్రమపరచు నా – [3]ఖల దోషములకై యిపుడు – విలపించి వేఁడుకొందు ॥నాయన్న॥

– పురుషోత్తము చౌధరి

## 180 క్రీస్తు సిలువ బాధ

రా – గాంధారి తా – ఏక

మనస యేసు మరణ బాధ – లెనసి పాడవే – తన – నెనరుఁ జూడవే యా – ఘనునిఁ గూడవే = నిను మనుప జచ్చుటరసియే – మరక వేఁడవే ॥మనస॥

1. అచ్చి పాపములను బాప – వచ్చినాఁడఁట – వా – క్కిచ్చి తండ్రితో – నా – గెత్సెమందున = తాఁ – జొచ్చి యెదను నొచ్చి బాధ – హెచ్చుగనెనఁట ॥మనస॥

2. ఆ నిశీధ రాత్రి వేళ – నార్భటించుచు – న – య్యో నరాంతకుల్ – చేఁ – బూని యీటెలన్ = ఒక – ఖూని వానివలెను గట్టి – కొంచుఁబోయిరా ॥మనస॥

3. పట్టి దొంగవలెను గంత – గట్టి కన్నులన్ – మరి – గొట్టి చెంపలన్ – వడిఁ – దిట్టి నవ్వుచున్ = నినుఁ – గొట్టి రెవ్వ రదియు మాకుఁ – జెప్పుమనిరఁట ॥మనస॥

---

[1]సమీపము. [2]ముక్క. [3]దుష్టమైన.